పత్రికాప్రకటన                                                కాకినాడ జూలై 26, 2018.

పిఠాపురం, తుని అసెంబ్లి నియోజక వర్గాల పరిధిలో మంజూరయిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు చెందిన పనులన్నింటిని ఆగష్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారంనాడు కలక్టరేటు కోర్టుహాలులో పిఠాపురం, తుని నియోజకవర్గాల పరిధిలో గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పిఠాపురం శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, డ్వామా, ఎస్.సి, బిసి, మైనారిటి, కాపు కార్పోరేషన్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయశాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, రెవెన్యూ అధికారులు, ఎంపిడిఓలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఇతరశాఖల అధికారులతో వారి వారి శాఖల ద్వారా నియోజక వర్గంలో చేపడుతున్న పనుల ప్రగతిని కలక్టరు సమీక్ష చేసారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ గ్రామాల్లో మంజూరైన సిమెంట్ రోడ్లు, వంతెనలు, డ్రైయిన్లు, మరుగుదొడ్లు,గృహనిర్మాణాలు, ఆటస్థలాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, మంచినీటి పధకాలు, కమ్యూనిటీహాళ్లు, ఇరిగేషన్ పనులు, స్మశాన వాటికలు, ఇతర అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరయిన పనులలో ప్రగతిలో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయాలని అలాగే మంజూరయి ఇంతవరకు మొదలు పెట్టని పనులన్నింటిని కేన్సిల్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్.సి, బిసి, కాపు, మైనారిటి, ఇతర కార్పోరేషన్ల ద్వారా గుర్తించిన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుణాలు మంజూరులో సహకరించని బ్యాంకర్లను ఆయా మున్సిపల్ కమీషనర్లు, తహసిల్ధార్, ఎండిఓ, సంబంధిత శాఖల అధికారులు సంప్రదించి సత్వరమే లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి నియోజకవర్గాలలో మంజూరయిన విలేజ్ పార్కులు, గ్రావు పంచాయితీ భవనాలు, రెవెన్యూ కార్యాలయాలు, అంగన్ వాడీ భవనాలు, అర్బన్, రూరల్ హౌసింగ్, చర్చిలు, మసీదులు, నిర్మాణం, మరమ్మత్తులు, ఇతర పనులు అన్నింటిని ఆగష్టు 15వ తేదీలోగా పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలక్టరు ఆదేశించారు. నియోజక వర్గాలలో మంజూరైన అంగన్ వాడీ భవనాలన్నింటిలోని మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, త్రాగునీరు సదుపాయాలను కల్పించాలని, లింక్ రోడ్లు, పుంతరోడ్లు, మట్టిరోడ్లు, ఇతర పనులన్నింటిని పూర్తి చేయాలని, సంక్షేమ పధకాలకు అంత్యంత ప్రాధన్యత నిచ్చి రుణ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. మంజూరయిన పనులన్నింటికి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. కౌలు రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి నియోజక వర్గాలలో 25కోట్లు రుణాలు చెల్లించాలని ప్రకృతి వ్యవసాయం విస్తరించడంతో పాటు సూక్ష్మపోషకాలు పంపిణీ చేయాలని సూచించారు. సంఘీక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరయిన వసతి గృహాలు భవనాలు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమకూర్చాలని ఆర్‌డిఓ, తహసిల్ధారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పిఠాపురం శాసన సభ్యులు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మాట్లాడుతూ పిఠాపురం నియోజక వర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో మంజూరయిన అభివృద్ధి సంక్షేమ పనులన్నింటికి, గృహ నిర్మాణం, లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు ఇతర కార్యక్రమాలకు అంత్యంత అధిక ప్రాధాన్యత నిచ్చి పనులను చేపట్టాలని కలక్టరును కోరారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ నియోజక వర్గాల్లోని పిఠాపురం, తుని నియోజక వర్గాల శాసన సభ్యులు సూచించిన అంశాలన్నింటికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలని అధికారులను కలక్టరు ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్.సి, బిసి, కార్పోరేషన్ ఇడిలు డేవిడ్ రాజు, ఎం.జ్యోతి, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణారావు, వ్యవసాయశాఖ జెడి ప్రసాద్, కాకినాడ ఆర్‌డిఓ ఎల్.రఘుబాబు సెట్రాజ్ సిఇఓ మల్లిబాబు, తహసిల్థారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్థారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)